JNTUFASTUPDATES.COM



# TENTH CLASS MODEL PAPER

2020 New Pattern

## SUMMATIVE ASSESSMENT - 2

## SOCIAL STUDIES PAPER - I

Time: 2 Hrs. 45 Min. (Telugu Version) Max. Marks: 50

**సూచనలు**

1. అన్ని ప్రశ్నలకు సమాధానాలు జవాబు పత్రంలోనే రాయాలి.
2. ప్రశ్నపత్రంలో 4 సెక్షన్‌లు, 33 ప్రశ్నలు ఉంటాయి.
3. సెక్షన్ – IV లోని ప్రశ్నలకు అంతర్గత ఎంపిక ఉంటుంది.
4. ప్రశ్నపత్రం చదవడానికి 15 నిమిషాలు, జవాబులు రాయడానికి 2.30 గంటలు కేటాయించారు.

### సెక్షన్ - I

సూచనలు: i) అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

ii) ప్రతి ప్రశ్నకు $\frac{1}{2}$ మార్కు. $12 \times \frac{1}{2} = 6$

1. హిమాలయాల్లో సమాంతరంగా ఉండే మూడు పర్వతశ్రేణులు ఉన్నాయి.
   i) హిమాద్రి ii) నిమ్న హిమాలయాలు iii) ........
   మూడో పర్వత శ్రేణి పేరు రాయండి.
2. సగటు ఆదాయం ఎలా వస్తుంది?
3. కిందివాటిలో ఉత్పత్తి ప్రక్రియలో ప్రకృతి దేనిలో ప్రధానపాత్ర పోషిస్తుంది?
   ఎ) యంత్రాలు బి) పరికరాలు
   సి) గనులకు సంబంధించిన పనులు డి) సేవలు
4. భారతదేశంలో 2011 తర్వాత సంపూర్ణ జనగణన ఏ సంవత్సరంలో జరగనుంది?
5. మొదటి జతలోని రెండు అంశాల మధ్య ఉన్న సంబంధం ఆధారంగా రెండో జతను పూరించండి.
   సిమ్లా : హిమాలయాలు : : ఊటీ : ?
6. చిప్కో ఉద్యమం ప్రధాన లక్ష్యం ఏమిటి?
   ఎ) సారాను నిషేధించడం
   బి) చెట్లను కాపాడటం
   సి) మానవ హక్కులను పరిరక్షించడం
   డి) లింగ వివక్షతకు వ్యతిరేకంగా పోరాడటం
7. i) ఒక ప్రదేశంలో నివాస స్థలాన్ని, మన జీవితాలను ఏర్పరచుకునే పద్ధతినే నివాస ప్రాంతం అంటారు.
   ii) మానవులు సుమారు 2 లక్షల సంవత్సరాలపాటు సేకరణ వేటగాళ్లుగా గుంపుల్లో జీవించారు.
   పై వాక్యాల్లో సరైంది?
   ఎ) i మాత్రమే బి) ii మాత్రమే సి) ఏదీకాదు డి) i, ii
8. నీటిని వృథా చేయకుండా ఉండేందుకు మీరు ఇచ్చే నినాదం?
9. కింది పట్టికను పరిశీలించి ఇచ్చిన ప్రశ్నకు సమాధానం రాయండి.




ప్రశ్న: స్త్రీ, పురుష నిష్పత్తి ఏ సంవత్సరంలో తక్కువగా ఉంది?

10. ప్రపంచ ఆహార దినోత్సవాన్ని ఏ తేదీన నిర్వహిస్తారు?
11. వలసవెళ్లిన వారి మీద వలస ప్రభావం చాలా తీవ్రంగా ఉంటుంది. వారు ఎలాంటి ఇబ్బందులకు గురవుతారు?
   ఎ) భిన్నమైన వాతావరణం, ఒత్తిడి, ఆహార మార్పు
   బి) డబ్బు కొరత, ఒత్తిడి, ఆహార మార్పు
   సి) ఒత్తిడి, భిన్నమైన వాతావరణం, డబ్బు కొరత
   డి) ఆహార మార్పు, డబ్బు కొరత, భిన్నమైన వాతావరణం
   పై వాటిలో సరైంది?
12. మధ్యప్రదేశ్, గోవా, హరియాణా, మహారాష్ట్రలను అవి ఉన్న ప్రదేశం ఆధారంగా దక్షిణం నుంచి ఉత్తరానికి అమర్చి రాయండి.

### సెక్షన్ - II

సూచనలు: i) అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

ii) ప్రతి ప్రశ్నకు ఒక మార్కు. $8 \times 1 = 8$

13. సెజ్ (SEZs) లలో ఎలాంటి సౌకర్యాలు ఉంటాయి?
14. అంతర్గత, అంతర్జాతీయ వలసల మధ్య తేడా ఏమిటి?
15. ఆంధ్రప్రదేశ్‌లోని ఏ ప్రాంతాల్లో జనసాంద్రత ఎక్కువగా ఉంది? కారణం ఏమిటి?
16. హిమాలయ నదులను జీవనదులు అని ఎందుకు పిలుస్తున్నారు?
17. విమానాశ్రయ నగరం అని దేన్ని అంటారు?
18. 'వ్యవస్థీకృత రంగంలోని ఉద్యోగాలను అందరూ కోరుకుంటారు'. వ్యాఖ్యానించండి.
19. కింది పట్టికను పరిశీలించి ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి.

**డిసెంబరు 2011లో వివిధ వ్యవసాయ పనులకు ఆంధ్రప్రదేశ్‌లో రోజువారీ కూలీ రేట్లు (రూపాయల్లో)**

| కార్మికులు | దున్నడం | విత్తడం | కలుపు తీయడం | నాట్లు వేయడం | కోత | పోత | నూర్పిడి | పత్తి ఏరడం |
|---|---|---|---|---|---|---|---|---|
| పురుషులు | 214 | 197 | 215 | – | 164 | 168 | 152 | – |
| స్త్రీలు | - | 152 | 130 | 143 | 126 | 124 | 118 | 136 |

ఎ) పై పట్టిక మనకు ఏం తెలియజేస్తుంది?
బి) ఒక పనికి స్త్రీల కంటే పురుషులకు ఎక్కువ కూలీ ఎందుకు లభిస్తుంది?

20. కింది పటాన్ని పరిశీలించి ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి.




గంగా, బ్రహ్మపుత్రల సంగమం

ఎ) గంగానది ఒడ్డున ఉన్న రెండు పట్టణాలను రాయండి.
బి) పటంలో భారతదేశానికి తూర్పున ఉన్న పొరుగు దేశం ఏది?

### సెక్షన్ - III

సూచనలు: i) అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

ii) ప్రతి ప్రశ్నకు రెండు మార్కులు. $8 \times 2 = 16$

21. హరిత విప్లవం విస్తరించడం వల్ల ఎలాంటి పర్యావరణ సమస్యలు ఏర్పడ్డాయి?
22. హిమాచల్‌ప్రదేశ్‌లో విద్యకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వడం వల్ల ఎలాంటి ఫలితాలు వచ్చాయి?
23. ఆహార వృథాను అరికట్టడానికి రెండు నినాదాలను రాయండి.
24. తూర్పు, పడమర మైదాన ప్రాంతాల మధ్య తేడాలేవి?
25. చిన్నరైతులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను క్లుప్తంగా వివరించండి.
26. వృద్ధాప్యంలో కొందరి జీవితాలు చాలా దుర్భరంగా ఉంటున్నాయి. వారు ఎలాంటి బాధలు పడుతున్నారో తెలపండి.
27. కింది రేఖా చిత్ర పటాన్ని పరిశీలించి ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి.

2009–10లో బియ్యం, గోధుమల కొనుగోళ్లలో రేషను దుకాణాల నుంచి కొన్నశాతం




ఎ) బియ్యాన్ని అత్యధికంగా కొనుగోలు చేస్తున్న రాష్ట్రాలేవి?
బి) ఏ ఆహార ధాన్యాన్ని తక్కువగా కొనుగోలు చేస్తున్నారు?

28. భారతదేశ పటాన్ని పరిశీలించి ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలు రాయండి.




ప్రధాన అంతర రాష్ట్ర వలస మార్గాల అంచనా: 2001 - 2011

ఎ) అంతర్ రాష్ట్ర వలస మార్గాలు ఏ రాష్ట్రాల్లో అధికంగా ఉన్నాయి?
బి) బిహార్ నుంచి ఏ రాష్ట్రాలకు వలస వెళ్తున్నారు?

### సెక్షన్ - IV

సూచనలు: i) అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

ii) ప్రతి ప్రశ్నకు నాలుగు మార్కులు.

iii) ప్రతి ప్రశ్నకు అంతర్గత ఎంపిక ఉంటుంది. $5 \times 4 = 20$

29. a) ద్వీపకల్ప పీఠభూమి నిర్మితీయ లక్షణాలను వివరించండి.

(లేదా)

b) పట్టణీకరణ వల్ల తలెత్తే సమస్యలను రాయండి.

30. a) కింది పట్టికను పరిశీలించి ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి.

**సంప్రదాయ భారతీయ కాలాలు**

| రుతువులు | తెలుగు నెలలు (చాంద్రమాన సంవత్సరం) | ఇంగ్లిష్ నెలలు (సూర్యమాన సంవత్సరం) |
|---|---|---|
| వసంతం | చైత్రం - వైశాఖం | మార్చి - ఏప్రిల్ |
| గ్రీష్మం | జ్యేష్ఠ - ఆషాఢం | మే - జూన్ |
| వర్ష | శ్రావణం - భాద్రపదం | జులై - ఆగస్టు |
| శరత్ | ఆశ్వయుజం - కార్తీకం | సెప్టెంబరు - అక్టోబరు |
| హేమంతం | మార్గశిరం - పుష్యం | నవంబరు - డిసెంబరు |
| శిశిరం | మాఘం - ఫాల్గుణం | జనవరి - ఫిబ్రవరి |

ఎ) రుతువుల విభజన దేని ఆధారంగా జరిగింది?
బి) శ్రావణ మాసం ఏ రుతువులో వస్తుంది?
సి) ఏ తెలుగు నెలలో వేడి ఎక్కువగా ఉంటుంది?
డి) నవంబరు, డిసెంబరులలో వచ్చే రుతువు ఏది?

(లేదా)

b) కింది గ్రాఫ్‌లను పరిశీలించి మీ విశ్లేషణను రాయండి.

స్థూల జాతీయ ఉత్పత్తిలో వివిధ రంగాల వాటా




31. a) 'అనేక రాష్ట్రాల్లో భూగర్భ జలాలకు సంబంధించిన చట్టాలు కాలం చెల్లినవి. ప్రస్తుత పరిస్థితులకు అనుకూలమైనవి కావు'. దీనిపై మీ అభిప్రాయం తెలపండి.

(లేదా)

b) 'వేర్వేరు వ్యక్తులకు వేర్వేరు అభివృద్ధి లక్ష్యాలు ఉండవచ్చు. ఒకరికి అభివృద్ధి అయ్యేది మరొకరికి కాకపోవచ్చు. అది మరొకరికి విధ్వంసం కూడా కావచ్చు'. వ్యాఖ్యానించండి.

32. a) ఖనిజాలు, ఇతర సహజ వనరులను వేగంగా సంగ్రహించడం వల్ల భవిష్యత్తు అభివృద్ధి అవకాశాలు దెబ్బతింటాయి. మీరు ఏకీభవిస్తారా?

(లేదా)

b) ప్రపంచీకరణ భవిష్యత్తులో కూడా కొనసాగుతుంది. ఇప్పటి నుంచి ఇరవై ఏళ్ల వరకు ప్రపంచం ఎలా ఉంటుందో ఊహించి రాయండి.

33. భారతదేశ అవుట్‌లైన్ మ్యాప్‌లో కిందివాటిని గుర్తించండి.

a) ఎ) పాఠశాల విద్యా విప్లవంగా పరిగణిస్తున్న రాష్ట్రం
బి) వివిధ నెలల్లో ఉష్ణోగ్రతల్లో ఎక్కువ తేడా ఉండే ఏదైనా ఒక ప్రాంతం
సి) ఆదర్శ గ్రామ పథకం కింద ఎంపికైన గ్రామం
డి) భారతదేశ ప్రామాణిక రేఖాంశం

(లేదా)

b) ఎ) కాంచన గంగ బి) భారత ఎడారి సి) దక్కన్ పీఠభూమి
డి) లక్షద్వీప్ దీవులు

*-బొమ్మిడి నారాయణ రావు*